రామా స్టీల్ ట్రేడర్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద
నెల్లూరు-3
ఫోన్ : 2017, 2165 రెసి : 1214
మావద్ద కార్‌స్టీల్, రౌండ్లు, యాంగ్లర్లు, పట్టాలు మరియు అన్ని రకముల ఇనుపసామానులు హోల్‌సేలుగా సరసమైన ధరలకు లభించును సంప్రదించండి.


# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 52 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 11


మ్యారేజి స్పెషల్ వెరైటీస్ వచ్చియున్నవి.
విచ్చేయండి! ఫోన్ 2420
VIMAL
విమల్ సిల్క్ హౌస్
అవుటైజ్‌డ్ షోరూమ్
కపుర్‌లేన్ నెల్లూరు.

# ఊహాగానంలో రాజ్యసభ అభ్యర్థులు!

శాసనసభ ఉపఎన్నికలకు కాంగ్రెస్ ఐ అభ్యర్థుల నిర్ణయం విశ్లేషణమీద ఐందిరకగా సాగిపోయింది. శాసనసభ నుంచి శాసనమండలికి ఎన్నిక కావల్సిన అభ్యర్థి కూడా అనుకున్నట్లే నిర్ణయమైపోయారు. ఇక మిగిలింది రాజ్యసభ ఎన్నికలకు అభ్యర్థులు. ఎందుకో ఆలస్యం జరుగుతూంది.

శాసనసభ ఉపఎన్నికలకు రామాయపట్నం నియోజకవర్గానికి సరే ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య అభ్యర్థిత్వం అందరూ అనుకున్నదే. ఇక ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి శ్రీ ఎ. బి. కృష్ణను, చీరాలకు చిన్నబాపయ్యశెట్టిని, పార్లమెంట్ రిజర్వుడు స్థానానికి శ్రీ ఎస్. చంద్రశేఖర్‌ను అభ్యర్థులుగా ఎంపిక చేశారు.

> మా రాజకీయ పరిశీలకుడు

శాసనమండలికికూడా అందరూ ఊహించినట్టే శ్రీ ముత్యంరెడ్డి అభ్యర్థి అయ్యారు.

రాజ్యసభకు శ్రీ ఇంద్రసేనారెడ్డి ఒక అభ్యర్థి కానేవడంటివుంది ఇంద్రసేనారెడ్డికి ఇప్పుడు ముఖ్యమంత్రి ఆంతరంగికుడన్న క్వాలిఫికేషన్ ఒక్కటితప్ప, మరేవదలీ లేదు. శాసనమండలిలోగానీ, శాసనసభలోగానీ సభ్యత్వమైనాలేని ఇంద్రసేనారెడ్డికి 'పెత్తనం' అంటగట్టడం రాజ్యాంగాతీతమైన అధికారంగా వుందన్న విమర్శ లేకపోలేదు. అప్పట్నుంచి ఆయన్ను ఏదో విధంగా అధికార చట్రంలో బిగించడానికి ముఖ్యమంత్రి యోచిస్తూనే వున్నారని విని

—కొరవ 8 పేజీలో

# తుంగభద్ర నీటికి అన్నీ అవరోధాలే!

తుంగభద్ర నీళ్ళసంగతేమిటి? అసలు వస్తాయా, రావా? వచ్చినా పైర్లుప్రాణంతో వుండగానే వస్తాయా? పైమండేవాళ్ళ రానిస్తారా? ....ఎక్కడతట్టినా ఇవేప్రశ్నలు, ఇదే చర్చ! రోజురోజుకడచేకొద్దీ రైతాంగంలో ఆత్రుత అధికమౌతున్నది, ఆందోళన పెరిగిపోతున్నది.

అసలు నీళ్ళొస్తాయో, రావో తేల్చిచెప్పమని రైతులు మా ఆఫీసుకు వచ్చి అడుగుతున్నారు, ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. వారిఆందోళనచూస్తుంటే పరిస్థితి ఎంత దారుణంగావుందో స్పష్టంగా తెలుస్తున్నది.

ఐతే ఈ ప్రశ్నలకు మేమేకాదు, అధికారులుకూడా జవాబుచెప్పలేని స్థితిలో, సంకటపరిస్థితిలో వున్నారు.

తుంగభద్ర నీళ్ళొస్తాయని శ్రీ జనార్దనరెడ్డి మాకుచెప్పి వెంకావస్తున్నది. అప్పటినుంచి సరైన, సక్రమమైన కృషి జరిగి

> నెల్లూరు రైతాంగం ఆందోళన

వుంటే, గట్టిగా ప్రయత్నించివుంటే, ఈ నెలరోజులలో తుంగభద్ర నీళ్ళుకాదుగదా, కావేరినీళ్ళే దింపివుండవచ్చు. పైర్లను

—కొరవ 8వ పేజీలో


షడ్రసోపేతమైన భోజనానికి సర్వజనప్రీతిపాత్రానికి

## వెంకటరమణ డీలక్స్

శాకాహార భోజనశాల

పొగతోట - నెల్లూరు.

**9-3-81 తేది సోమవారం ప్రారంభించబడింది.**

**- ప్లేటు భోజనం 2-00 రూపాయలు మాత్రమే -**

★

ప్రజల అవసరాలను ఇతోధికంగా తీర్చడానికి నెల్లూరు హోటల్స్ కీర్తిని యినుమడింపజేయాలనే సత్సంకల్పముతో వి. హెచ్. బాబు నిర్వహణలో ప్రారంభింపబడిన జంట హోటల్స్

వెంకటరమణ విలాస్. వెంకటరమణ డీలక్స్

వెంకటరమణ విలాస్‌లో పెరుగుతున్న రద్దీకి కారణంగా శుచి.శుభ్రత లోపించకుండా ప్రారంభించబడిన భోజనశాల వెంకటరమణ డీలక్స్ షడ్రసోపేతమైన భోజనానికి వచ్చేపోయే టూరిస్టుల అభిమానాలకు అనురాగాలకు పాత్రమై 'అన్నపూర్ణగా' రాణించగలదనడంలో అతిశయోక్తిలేదు.

అచిరకాలంలోనే చిరస్థాయిని సంతరించుకోగలదని సర్వజన ప్రీతిపాత్రమై విరాజిల్లగలదని నెల్లూరు నగరానికి వెలలేని 'ఆభరణంగా' ప్రకాశించగలదని ఆశించవచ్చు.

లాభ నష్టాలకు బేరీజు వేయక ప్రజాదరణ చూరగొనడమే ప్రధాన లక్ష్యంగా భావిస్తున్న ఈ హోటల్స్ ప్రొప్రయిటర్ వి. హెచ్. బాబుకు ఈ జంట హోటల్స్ కొంగు బంగారము కావాలని ఆశిస్తున్నాము.

- ఆశీస్సులతో -

బి. గంగాధరరెడ్డి, కె. వి. ఆర్. బ్రదర్స్ అండ్ సన్స్

# గ్రామాలలో అప్పుడే కరెంటు కటకట!

ఎండాకాలం ఇంకా [illegible] వల్లెల నుంచి అప్పుడే [illegible] వార్తలు అందుతున్నాయి. [illegible] పిక్కులేక, మోటార్లు [illegible] వల్ల ఉపయోగించుకో[illegible] పైర్లు ఎండిపోతుంటే, [illegible] తుంటే రైతు గుండె [illegible] కరువు మేరిపోతున్న[illegible]

ముత్తుకూరు పరిస[illegible] గ్రామాలలో వారంలో జాలమంది [illegible] వుండడంలేదట. ఎప్[illegible] అర్ధరాత్రిలోనో అపరాత్రిలోనో ఒక [illegible] అప్పుడుకూడా ఓల్టేజి [illegible] మోటార్లు ఆడడంలేదని రైతులు గోల పెడు తున్నారు.

బుచ్చిలో కరెంటుస్థితి యింకా ఘోరంగా వుందని శ్రీ ఇప్పగుంట కృష్ణారెడ్డి రాస్తున్నారు. రోజుకు వాలగైదుగంటలుకూడా వుండడంలేదని, ఆకొద్దిలోకూడా రాను పోనుగా వుంటున్నదని, ఆయన చెప్తున్నారు.

కరువు కాలంలో పిక్కుపడే ఇవ్వలేకున్నారు, కనీసం కరెంటైనా సక్రమంగా ఇవ్వకుంటే రైతు ఏమైపోవాలి? ఎవరితో చెప్పుకోవాలి? వి. వి. రెడ్డిగారూ, ఈ రెండు నెలల వరకైనా కరెంటు సక్రమంగా వచ్చేలా అయ్యేటు చూడండి!

### సూళ్ళూరుపేట మిల్లు కొట్లాట

సూళ్ళూరుపేట అభిరామి రైస్ మిల్లులో [illegible] రావిక్కులేని రోజంటూ

## జిల్లా వార్తలు

వుండే లేదు మొన్న 6 తే[illegible] [illegible] హ్నా సమ్మెలో ఉద్యాసనకు గురైన కార్మికులు కొందరు మిల్లుముందు పికెటింగ్ చేస్తున్నారట. వీరికి, మిల్లులోపల పనిచేస్తున్న మరికొందరు కార్మికులకు ఘర్షణ చెలరేగిందట. ఈ కొట్లాటలో ఉభయపక్షాలకుచెందిన దాదాపు 9 మందికి గట్టిదెబ్బలు తగిలాయట. వారిని ఆస్పత్రిలో చేర్పించారు. కొట్లాట నివారించను ఒడ్డంపోయిన పోలీసులిద్దరికీకూడా దెబ్బలు తగిలాయట.

ఈఘర్షణలో గాయపడిన కార్మికులకు వైద్యసహాయం లేకుండా చేశారని. పైగా పోలీసులు కేసులుకూడా పెట్టారని సి. ఐ. టి. యు. ఆరోపణ.

సమ్మెలు, దీక్షలు, కొట్లాటలు, ఘర్షణలతో అభిరామ రైస్ మిల్స్ ఎప్పుడూ అశాంతిపాలవుతూ వున్నది. దానివల్ల గ్రామంలోకూడా ప్రశాంతత లోపిస్తున్నది అధికారులు ఈగొడవలను పరిష్కరించలేరా?

### మన్నంగిదిన్నె అరెస్టు

కావలి తాలూకా అంతటా సంచలనం కలిగించిన మన్నంగిదిన్నె సర్పంచ్ తుంకం మాలకొండయ్య హత్యకేసులో ప్రధాన ముద్దాయిగా భావిస్తున్న చంచర్ల సుధాకరరెడ్డి (24) అనే యువకుణ్ణి మొన్న 2 తేది అరెస్టుచేశారు. ఇతను సింగపేటలో పుడగా అరెస్టు చేశారట. సుధాకరరెడ్డి దాదాపు పదినెలలనుంచి తప్పించుకొని తిరుగుతున్నారు.

### వెంకటగిరిలో టెలిఫోన్ కేంద్రాలు

వెంకటగిరి తాలూకా డక్కిలి, కాటంవేడు, ఆత్మకూరు(?), పాలెంకోట, చిరిగల్లు గ్రామాలలో కొత్త టెలిఫోన్ కేంద్రాలను మంజూరు చేశారట. ఎమ్మెల్యే శ్రీ నల్లవరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఈ కేంద్రాల స్థాపనకు కృషిచేసి, సాధించారు. ప్రతి గ్రామంలో పదిమంది సభ్యులు చేర్తే, ఎక్స్చేంజి ప్రారంభమౌతుందట.



జిల్లా యువమోర్చ అధ్యక్షుడు దువ్వూరు రాధాకృష్ణారెడ్డి సంధ్యారాణి. వీరి వివాహం 28 తేది నెల్లూరులో జరిగింది,

### గూడూరు హేతువాదులు

జిల్లాలో హేతువాద ఉద్యమానికి గట్టి పునాదులే పడుతున్నట్లున్నాయి; ఊరూరా హేతువాద సంఘాలేర్పడి చురుకుగా కార్యక్రమాలు జరుపుతున్నారు. గూడూరు హేతువాదులు 8 తేది ఒక బహిరంగసభ జరిపారు. శ్రీ ఏ. వి. ప్రభాకరరావు అధ్యక్షతించిన ఈ సభలో రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ రావిపూడి వెంకటాద్రి, ఉపాధ్యక్షుడు శ్రీ కె. పద్మారావు శ్రీ గణేశ్వరం బాబూరావు తదితరులు మాట్లాడారు. శ్రీ కె. పెంచలయ్య వందనాలు చెల్లించారు.

తర్వాత ప్రశ్నోత్తరాల కార్యక్రమం. సభకు వచ్చిన దాదాపు 200 మంది ప్రేక్షకుల ప్రశ్నలతో ఉపన్యాసకులను ఉక్కిరి బిక్కిరి చేశారు. బహిరంగ సభకుకూడా దాదాపు వెయ్యిమందికిపైగా వచ్చారట. ప్రజలలో హేతువాదంపట్ల ఇంత ఆసక్తి కల్గడం విచిత్రమే! ★



ప్రధాన[మంత్రి] ఇందిరాగాంధి

# ప్రధానమంత్రి 20 అంశాల కార్యక్రమం లక్షలాది కష్టజీవులకు వరప్రసాదం



ముఖ్యమంత్రి అంజయ్య

[ప్రధా]నమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సుస్థిరమైన ప్రగతికి సం[illegible] బడుగు వర్గాల అభివృద్ధికి జరపుతున్న కృషిలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించి. లక్షలాది మంది బలహీన వర్గాల ప్రజలలో కొత్త [ఆశ]లను చిగురింపచేసింది.

**వాస్తవాలే ఇందుకు దర్పణం. రికార్డు స్థాయిలో ఆహారోత్పత్తి :**

1978-79 లో రికార్డు స్థాయిలో 106.8 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తిచేశారు. తుఫాను, దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినప్పటికీ తాత్కాలిక ప్రణాళికలను త్వరితగతిని అమలు జరపడంతో 79-80 లో కనీసం 70 లక్షల టన్నుల మేరకు ఉత్పత్తి సాధించగలిగారు.

**ప్రజలకు చౌకవస్త్రాలు :**

అరవై శాతం మంది చేనేత పనివారలను సహకార పరిధిలోకి తెచ్చారు.

1977-78 లో 189 లక్షల చదరపు మీటర్ల చౌకవస్త్రాలను ఉత్పత్తిచేయగా 1978-79 లో 2.9 లక్షలు 1979-80 లో 330 లక్షల చదరపు మీటర్ల చౌక వస్త్రాలను ఉత్పత్తిచేసి అప్పుడు 388 కేంద్రాల ద్వారా ప్రజలకు పంపిణీ చేశారు.

**చౌకధర దుకాణాలద్వారా అత్యవసర సరుకులు :**

ఇప్పుడు 22,000 చౌక ధర దుకాణాల ద్వారా ప్రజలకు అత్యవసర సరకులను సరఫరా చేస్తున్నారు.

**భూ సంస్కరణలు :**

రాష్ట్రంలో భూ సంస్కరణలను తీవ్రతరంగా అమలు జరుపుతున్నారు. అందువల్ల 3.79 లక్షల ఎకరాల మిగులు భూమిని స్వాధీనం చేసుకున్నారు. 1,74,126 కుటుంబాలకు భూమి పంపిణీ చేశారు. వారిలో చాలా వరకు షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతులవారు ఉన్నారు.

**బలహీనవర్గాలకు ఇళ్ళు :**

ఈ పథకాన్ని ద్విగుణీకృతోత్సాహంతో అమలు జరుపుతున్నారు. 2.6 లక్షల కుటుంబాలకు 6,000 కొత్తగ్రామాలలో వసతి కల్పించారు. 12 లక్షల పేద కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు కేటాయించారు.

డైరెక్టరు సమాచార పౌరసంబంధశాఖ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ప్రకటితము. Lr. No. 9407/Advt/Cl-3/81


శుభాకాంక్షలు

నా మిత్రుడు

కె. హరినారాయణరెడ్డిచే

ప్రారంభించబడిన

విద్యానికేతన్

ఇంగ్లీష్ మీడియం స్కూల్

ఏ. కె. నగర్ - నెల్లూరు-4

ప్రభుత్వ అనుమతిపొందిన సందర్భంలో నా హృదయపూర్వక

— శుభాకాంక్షలు —

బి. వి. ఆర్. నాయుడు

డెవలప్‌మెంటు ఆఫీసరు,

L. I. C. of India

కోవూరు.

ప్రెస్టీజ్ ప్రెషర్‌కుక్కర్లు

Prestige



SALES & SERVICE

బాబు ఎలక్ట్రానిక్స్

కావలి - నెల్లూరు

ఫోన్ : 78 & 1212.

# శ్రద్ధాంజలి



మా తల్లి

## శ్రీమతి యర్రంరెడ్డి లక్ష్మీదేవమ్మ

8-3-81 తేది రాత్రి 8-35 గంటలకు గూడూరులో పరమపదించింది.

ఆమె పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలి.

కుమారులు :- వై. సి. రంగారెడ్డి, డా॥ వై.జె. ప్రభాకర రెడ్డి. కోడళ్ళు :- వై. వేదవతి వై. రాధాకుమారి. కుమార్తెలు :- డి. స్వర్ణలత. ఎ. హేమలత. డి. శుభోదయ. టి.నివేదిత. అల్లుళ్ళు :- డి. చంద్రశేఖర రెడ్డి. ఎ. సుందరరామిరెడ్డి. డి. చెంచురెడ్డి. టి. కోటారెడ్డి. ఎస్. శ్రీనివాసులు రెడి.

---

## డా. గ్రిద్దలూరు శంకరయ్యగారికి శ్రద్ధాంజలి

సృష్టిలో శాశ్వతమైనది స్నేహం. ఆ స్నేహానికి మారుపేరు మా డాక్టరు శంకరయ్య. విగర్వి విరాళ దరుదు. నల్లపరెడ్డి వంశానికి మంచి ఆప్తమిత్రులు డా॥ డాక్టరు శంకరయ్య అకాల మరణము, ఆశ్చర్య దిగ్భ్రాంతి చేసింది. వారి కుటుంబమునకు నా ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని నేను భగవంతుని ప్రార్థిస్తున్నాను.

నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి
కోట.

---



## శ్రద్ధాంజలి

శ్రీమతి
నందవరం కస్తూరిదేవి
ప్రిన్సిపల్ & కరెస్పాండెంట్
సుప్రభాత్ ఇంగ్లీషు మీడియం
నర్సరీ స్కూలు - గూడూరు

మమ్ము దుఃఖసాగరమున ముంచి స్వర్గస్థురాలైనది.
ఆమె ఆత్మకు శాంతికలగజేయాలని భగవంతుని ప్రార్థిస్తూ.

జననం : 14-9-1946
మరణం : 6-3-1981

భర్త : నందవరం కాశీనాథ్, మరియు కుమారులు, కుమార్తెలు.
తల్లిదండ్రులు : ఉదయగిరి వెంకటకృష్ణారెడ్డి. లక్ష్మమ్మ మరియు వారి కుటుంబ సభ్యులు.
సుప్రభాత్ కాన్వెంట్ స్కూల్ అధ్యాపక బృందం. & బంధుమిత్రులు-

---

## శ్రీ తల్పగిరి రంగనాధస్వామివారి దేవస్థానం - నెల్లూరు.

# బ్రహ్మోత్సవ ఆహ్వానం

### 15-3-81 నుండి 25-3-81 వరకు

ఆర్యా !

శ్రీ తల్పగిరి రంగనాధస్వామి వారి బ్రహ్మోత్సవములు తే 15—3—1981 ది ఆదివారం మొదలు తే 25—3—1981 బుధవారం వరకు జరుగును. కావున భక్తులెల్లరు పై వుత్సవములకు విచ్చేసి శ్రీస్వామివారి కృపకు పాత్రులు కాగోరుచున్నాము.

★ బ్రహ్మోత్సవ కార్యక్రమము ★

| తేది | వారము | ఉ॥ | సా॥ | ఉత్సవము |
|---|---|---|---|---|
| 15-3-81 | ఆదివారం | | 6-30 | అంకురారోపణము |
| 16-3-81 | సోమవారం | 4 30 | | ధ్వజారోహణము |
| | | | రా॥ 9-00 | శేషవాహనము |
| 17-3-81 | మంగళవారం | 8.00 | | సూర్యప్రభ |
| | | | రా॥ 9.00 | హంసవాహనము |
| 18-3-81 | బుధవారం | 8-00 | | సింహవాహనము |
| | | | రా॥ 9-00 | చంద్రప్రభ |
| 19-3-81 | గురువారం | | రాత్రి 9-00 | హనుమంత సేవ |
| 20-3-81 | శుక్రవారం | | రా॥ 11-00 | బంగారుగరుడ సేవ |
| 21-3-81 | శనివారం | | రా॥ 6-00 | కళ్యాణోత్సవం |
| 22-3-81 | ఆదివారం | 8-00 | | రథోత్సవము |
| 23-3-81 | సోమవారం | | 7-30 | అశ్వవాహనము |
| 24-3-81 | మంగళవారం | 8-00 | | మునుగులసేవ |
| | | | 8-00 | పుష్పకోటి |
| 25-3-81 | బుధవారం | | రా॥ 9.00 | దవనోత్సవం |

భక్తజన విధేయులు,

— ధర్మకర్తలమండలి —

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి యం. యస్. ఎ. ఛేర్మెన్.
శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి.
శ్రీ కనుమర్లపూడి నారాయణశెట్టి.
శ్రీమతి డి. శకుంతలమ్మ.
శ్రీ పి. కె. దొరస్వామినాయుడు.
శ్రీ పెనల సుబ్బరాయుడు.
శ్రీ యేలూరు చంద్రశేఖరం.
శ్రీ సేట్ జెట్మల్.
శ్రీ సోలా మోహనరావు.

పి. నాగిరెడ్డి, బి. ఎ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

విద్యుద్దీపాలంకరణ : నెల్లూరు రామా ఎలక్ట్రికల్ వర్క్సు

# తెలుగు పరిశ్రమనుంచి విలన్లు అదృశ్యమౌతున్నారా?

తెలుగు పరిశ్రమలో ఎప్పుడూ ఏదో ఒక కొరత రాజ్యమేలుతూనే వుంటుంది. కొన్నాళ్లు యువనటుల కొరత; ఇంకొన్నాళ్లు గాయకుల కొరత; ఎన్నాళ్ళనుంచో కథల కొరత; మంచి ఆపాత చిత్రాల (మూడ ఠగిన) కొరత. ఇన్నిరకాల కొరతలతో సతమతమయ్యే పరిశ్రమమీద ఇప్పుడు ఇంకొక కొత్త కొరత వచ్చిపడింది. మన పరిశ్రమలో ఇప్పుడు ఎంత వెతికినా ఒక్క విలన్ కూడా కన్పించడం లేదు.

తెలుగుచిత్రాలు పౌరాణికాలనుంచి జానపదాలకు, అటు మంచి సాంఘికాలకు, మధ్యలో క్రైం థ్రిల్లర్స్‌కు .... ఇట్లా రకరకాలుగా కప్పదాట్లు వేస్తూ, క్రమపరిణామం చెందుతూ ఇప్పటి ప్రేమకాలకు ఎదిగాయి. వివాహంలో ప్రేమపిచ్చి మరీ ముదరడం వల్ల కాబోలు, విలన్ అవసరమే లేకుండా పోతున్నారు, కథలో!

ఇంతకుముందు కథలో హీరోకెంత ప్రాధాన్యమో, విలన్‌కూ అంతే ప్రాముఖ్యం. జానపదాలలో గానివ్వండి, సాంఘికాలలో గానివ్వండి, క్రైం చిత్రాలలో గానివ్వండి ... లేందే చిత్రానికి పరిపూర్ణత వచ్చేది ...

... రోజులలో ఆర్. నాగేశ్వరరావు ... పెట్టిందిపేరు. రాజనాలను ... పరాకాష్ఠంగా ఊహించ ... గదా! అట్లే ప్రభాకరరెడ్డి, ... ంతారావు, సత్యనారాయణ.... ... కృష్ణంరాజుకూడా ... విలన్ ... గా గలిగింది. ... క్రైంచిత్రాలు తొందరతొం... ... రోజులలో ఎటుచూసినా ... వారేరి, ఎటుపోయిరి? ... కథలో నే విలన్లను ... చేస్తున్నారు ఇప్పటి ... తలు. హాస్యపాత్రలు చేయా... వీరెన్ల కార్యభారం అంతా హీరో కే ... న్నారు. ఇప్పటి మన చిత్రా... హీరో, విలన్, కమేడియన్ ...

... వులోకి దిగిన తర్వాత ఇక ... ఎక్కడమిగులుతారు. అందు ... అడపాదడపా ఒకటి రెండు ... న్ పాత్రలు సృష్టించబోతే, ... వారే కన్పించటంలేదట మన ... నూతన్‌ప్రసాద్, మోహన్ ... బు వంటి వార్ని కూడా ... స్తిరి; ఇక విలన్లు లేరని ... ఏంలాభం?

## ... కి ఏడు అవార్డులు

కేరళ ... అవార్డులన్నీ ఏటా గా ... జానకి కొట్టుకపోతున్నదట. 1980 కేరళ ఫిలిం అవార్డులలో జానకి ఉత్తమగాయనిగా ఎన్నికైంది. ఆమె ఈ అవార్డు అందుకో... ... వరుసగా ఇది ఏడవసారి అట. ... ఇరిమ్య ... చిత్రంలో ఆమె ఈ అవార్డుగీతం పాడింది.

## జీవితరథం

వి. మధుసూదనరావు ఇదివరకంతటి ముమ్మరంగా చిత్రనిర్మాణాలలోనికి పోతున్నట్లులేదు. ఒకటి రెండు చిత్రాలతోనే సరిపెట్టుకుంటున్నట్లుంది. ఆయన కొత్తచిత్రం జీవితరథం నిర్మాణం పూర్తయిందట. దీట్లో శోభనబాబు, రతి, హీరో హీరోయిన్లు. సుమలత, అల్లు రామలింగయ్య, రంగనాథ్, చాలాకాలానికి జగ్గయ్య నటిస్తున్నారు.

## రష్యాలో నైహూ

రష్యావాళ్ళకి భారతీయులమీద, భారతీయ చిత్రాలమీద మోజు జాస్తి. ఆదేశంలో ఇందిరాగాంధీ తర్వాత రాజకపూర్‌కే అధికప్రచారమట. అందువల్లనే అక్కడ తరచు మన చిత్రాలు ప్రదర్శితమౌ

## సినిమా

తుంటాయి. ఇటీవల వారు ఇక్కడికివచ్చి మన కథలతో చిత్రాలకూడా నిర్మించు కొంటున్నారు.

ఇప్పుడు రష్యన్ నిర్మాతలు కొందరు కలసి నైహూమీద ఒక డాక్యుమెంటరీ చిత్రం నిర్మించబోతున్నారట.

## మౌనగీతం

మన చిత్రాలెట్లావున్నా పేర్లు మాత్రం చాలాభావయుక్తంగా వుంటున్నాయి. క్రియేటివ్ కమర్షియల్స్ వారు నిర్మిస్తున్న చిత్రం పేరు మౌనగీతమట; చక్కటి పేరు. ఇక చిత్రమెట్లావుండబోతుందో మరి.

ఈ చిత్రానికి సుహాసిని నాయిక, ప్రతాప్ నాయకుడు.

## రజనీకాంత్ పెళ్ళి

రజనీకాంత్ గుట్టుచప్పుడుకాకుండా ఒక కాలేజి అమ్మాయి మెడలో తాళి కట్టేసాడు. లత అనే కాలేజి విద్యార్థిని రజనీకాంత్ దగ్గరకు వచ్చిందట, చూపులు కలసిన శుభవేళ ఎటువంటిదో మరి, అది ప్రణయమై వసువురాకుతో ముడిపడి పోయింది.

## హిందీలో దసరాబుల్లోడు

నాగేశ్వరరావుకు ఒక దశలో పునర్జన్మనిచ్చి, తెలుగు ప్రేక్షకులో కాన్ని ఉర్రూతలూపిన చిత్రం దసరాబుల్లోడును ఇన్నాళ్ళకు హిందీలో తీయబోతున్నారు. వి. బి. రాజేంద్రప్రసాద్ నిర్మాణం, దర్శకత్వం రెండూ ఒంటి చేతితో నిర్వహిస్తున్న ఈ చిత్రంలో జితేంద్ర దసరా బుల్లోడు, రేఖ కథానాయిక. ★

---

### పొదలకూరు గ్రామపంచాయితీ

Roc No. 116/81 Dated: 5-3-81

## టెండరు మరియు వేలము ప్రకటన

నెల్లూరు జిల్లా పొదలకూరు గ్రామపంచాయితీ ఏరియాలో ఈ దిగువ కనుపరచిన వేలములు తే 20—3—81 దీ మధ్యాహ్నము 2.00 గంటలకు బహిరంగముగా పంచాయితీ ఆఫీసు ఆవరణములో జరుపబడును. సదరు వేలంలో పాల్గొనువారు డిపాజిట్లు చెల్లించి వేలములో పాల్గొనవలయును. అదే రోజున 4.30 గంటలకు యీ క్రింది కనుపరచబడిన పనులకు సీల్డు టెండర్లు తీసికొనబడును ఆ రోజు సాయంత్రము 4.45 గంటలకు సదరు సీల్డు టెండర్లు తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు నిరాకరించబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలిసికొనవచ్చును.

వేలము

| స. నెం. | పాట వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1. | బస్ స్టాండు రుసుము 1981-82 సంవత్సరపు వసూలు చేసికొను హక్కు | రు 250 లు |
| 2. | కంపోస్టు వేలములు | రు 10 లు |
| 3. | పేడ వేలములు | రు 10 లు |
| 4. | పొదలకూరుచెరువులోను మరియు చిట్టేపల్లి చెరువులోను చేపల వేలము. | రు 25 లు |

— టెండరు —

| స. నెం. | పని వివరము | ఎస్టిమేటు మొత్తము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | పొదలకూరు గ్రామపంచాయితీలో చేరిన చిట్టేపల్లి గ్రామములోని మెయిన్‌రోడ్డు మరామ్మత్తు | 5000/- | 250/- |

టి. జాకబ్,
కార్యనిర్వాహక అధికారి,
పొదలకూరు గ్రామపంచాయితీ.



# తుంగభద్ర నీరు

[మొదటి పేజీ కొరవ]

బ్రతికించుకోవచ్చు.

కానీ అలా జరగలేదు. ప్రయత్నలోపం అవునేమో, అలసత్వం అలక్ష్యమేమో, మన రైతుల పాపం అవునో.... తుంగభద్ర నీటికి మాత్రం అడుగడుగున గండాలే, దారి పొడవునా అడ్డంకులే.

నెల్లూరు జిల్లాకు పెన్నా బ్యారేజి క్రింద నీరు అవసరానికి గండూరావుపేట ఆనకట్ట వద్ద ఒప్పించి నెంబరించింది, అది కె. సి. కెనాల్ ద్వారా కూడా మూడు వారాలు గడిచాయి. అక్కడనుంచి ప్రవాహానికి ఏమాత్రమూ కలేదు. అక్కడ మాత్రం ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అగస్త్యుడు మాదిరి అడ్డంపడి, మన నీళ్ళంతటినీ పోనీయక పట్టుకోయాడట. అందుకే ఇంత ఆలస్యం, ఇంత ఆందోళన.

ఆ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పుణ్యమా అని మన నీళ్ళు మైదుకూరు అవతలి దగ్గర నిల్చిపోయాయట. దానివల్ల నెల్లూరువందల క్యూసెక్కుల నీళ్లు అక్కడి రైతులు దర్జాగా వాడుకున్నారట. ఈలోగా చీఫ్ ఇంజనీరుకు ఈవిషయం తెలిసి, ఆయన హుటాహుటిన వచ్చి, ఇ. ఇ. ని మందలించి, మననీళ్ళు మనకు ఇప్పించడంతో అవి మైదుకూరునుంచి కదిలాయట. నిన్న రాత్రి (12 తేది) అవి నిమ్మ... నెల్లూరు చేరువకు వచ్చాయని, అవి మనకు రావడానికి నాలుగైదురోజులు పట్టుందని అధికారులంటున్నారు. నాలుగైదురోజులు దాదాపు పదిరోజులు పట్టవచ్చునని ఒక అంచనా. ఇదీ పరిస్థితి.

ఆ నీళ్ళు నెల్లూరు పొలిమేరలు చేరేటప్పటికి ఇక్కడి వంటలపరిస్థితి ఏమిటి? అప్పటిదాకా అవి ప్రాణం ఉగ్గబట్టుకొని వుండగలవా అన్నది ఇప్పటి ప్రశ్న.

పెన్నా డెల్టాక్రింద సాగుచేసిన్న దాదాపు యాభై వేల ఎకరాల ఐ ఆర్. 20 2508 పైర్లకు తుంగభద్ర నీరు అమృతోపమానం కావచ్చునుకొన్నాం. కానీ అధికారుల అలసత్వంవల్ల, అనవసర ఆలస్యంవల్ల అవి నిరుపయోగమయ్యేట్లున్నాయి. ఇప్పటి అంచనాల ప్రకారం తుంగభద్రనీరు వచ్చేసరికి దాదాపు సగభాగం పైర్లు ఎండిపోతాయట. కనిగిరి రిజర్వాయరుక్రింద పైర్లకు నిజంగా ఈ ఆలస్యం చావుదెబ్బ. కావలి పాయదలక్రిందవున్న పొలాల పరిస్థితి అదే.

అప్పటికి రాకుండా బ్రతికివుంటే పైర్లుకూడా దిగుబడి సగభాగం తగ్గిపోతుంది. ఫిల్టర్ పాయింట్ల క్రింద వున్న పైర్లమాత్రమే నికరంగా నిలబడగల్గాయి. తుంగభద్రనీరు ఒక్క వారం ముందు వచ్చివుంటే రైతులు ఎంతో సంతోషించి వుండేవారు, పైర్ల ప్రాణాలు నిలుపుకునేవారు. ఇప్పుడు అనుమానమే.

పోతే, మనకంటూ కేటాయించిననీటిని మధ్యలో గుటకేయడానికి సాహసించిన ఆ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మీద ఏ చర్యా లేదా? ★

## రాజ్యసభ ఎన్నికలు

(మొదటిపేజీ కొరవ)

కిది. 'రాజకీయ సంహారాదారు'డనే ఒక పదవి సృష్టిస్తారని ఆమధ్య వినవచ్చింది. ఇదే ఎందువల్లనో తర్వాత ఆ ప్రయత్నం విరమించుకున్నారు. ఇది దృష్టిలో వుంచుకుంటే, రేపటి రాజ్యసభ ఎన్నికల్లో ఇంద్రసేనారెడ్డి అభ్యర్థిత్వంకోసం ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయత్నానికి అర్థమేమిటో తెలుసుకోవచ్చు.

ఇంద్రసేనారెడ్డి అభ్యర్థిత్వానికి ఇందిరాగాంధీ ఆమోదం లభిస్తుందా అనే సందేహాలు కూడా వున్నాయి. కాని అవి నిరాధారాలని, ఆమె ఆమోదం లభింపజేసుకోవడం అంజయ్యకు మించినదేమీ కాకపోవచ్చునని అంటున్నారు.

రాజ్యసభకు మరొక అభ్యర్థిగా శ్రీ బాలసుబ్బారావు పేరు వినవస్తోంది. మాజీస్థానానికి స్వర్గీయ బెజవాడ వెంకటరావు సతీమణినే అభ్యర్థిగా నిర్ణయించవచ్చునంటున్నారు. ఆమెను శాసనమండలికి ఎన్నికచేసి, రాజ్యసభకు అభ్యర్థిత్వం మరెవరికైనా ఇస్తారనే మాట వినవచ్చిందికాని, ఇప్పుడు శాసనమండలికి శ్రీ ముత్యంరెడ్డిని నిర్ణయించేశారు గనుక, ఆ ప్రసక్తి వుండదు.

మొత్తంమీద రాజ్యసభ స్థానాలన్నీ కాంగ్రెస్ ఐకి దక్కడంలో సందేహం ఏమీలేనట్టే. శాసనసభ ఉపఎన్నికల్లోకూడా నాలుగుస్థానాలూ కాంగ్రెస్ ఐకే దక్కడం తధ్యమనుకోవచ్చు. పైగా ప్రతిపక్షాలన్నీ కలిసి ఒకే అభ్యర్థిని నిలబెట్టే ప్రయత్నంకూడా విఫలం కావడంతో కాంగ్రెస్ ఐ పని మరీ సులువైపోయింది. ★

## జనవాణి

(3వ పేజీ కొరవ)

తోడ్లుకుంటే, ఎటూ పెంచలేరు, తగ్గించాలేరు. కనీసం లారీలు, ఆర్. టి. సి. బస్సులవంటి వాహనాలనైనా టౌన్‌లోకి రాకుండాచూసే ఏర్పాటు వెంటనే చేయకుంటే ట్రాఫిక్ అదుపు తప్పిపోతుంది. నెల్లూరుకు బైపాస్‌రోడ్డు అన్నది ఎన్నేళ్ళనుంచో అంటూవున్నారు. అదేదో త్వరగా పూర్తి చేయగలిగితే, నగరం ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి. పెన్నకు మరొక బ్రిడ్జి కట్టే ఆలోచనకూడా వుందని విని కిది. దానిని త్వరితంగా పూర్తిచేస్తే ప్రజానీకానికి ఎంతోమేలు చేసినవారవుతారు.

నెల్లూరు -కృష్ణ

★


తిరుమల "వెంకటరమణ" ని

ప్రసాదాలు భక్తులకు ఎంతో యిష్టం

నెల్లూరు "వెంకటరమణ"

ఫలహారాలు భోక్తలకు ఎంతో ప్రీతి

మనసుకునచ్చే ఆతిధ్యానికి

మధుర రుచులకు

ఉల్లాసాన్నిచ్చే కూల్ డ్రింక్స్

వెంకటరమణ విలాస్

శాకాహార భోజన ఫలహారశాల

పొగతోట — నెల్లూరు

వి. హెచ్. బాబు

ప్రొప్రయిటర్.

అతి త్వరలో ప్రారంభం : స్వీట్సు, సావరీస్.



M. B. B. S. (Entrance) and

B. Teah (Entrance) for 1981

6 సంవత్సరముల నుండి పై కోర్సులకు

మేము శిక్షణ ఇస్తున్నాము.

★ పై కోర్సులు సంబంధించిన పూర్తి నోట్సు Cyclostyle చేసి ఇవ్వబడును.

★ ప్రతివారము వివరణ పరీక్షలు నిర్వహించబడును.

★ Entrance పరీక్షలో మీకు ఇచ్చే Question Papers పద్ధతి లోనే మేము Question Papers తయారుచేసి పరీక్షలు నిర్వహించెదము. (ఒకే Sheet 160 Bits)

★ కళాశాలలో పనిచేసే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇవ్వబడును.

★ మే నెల మూడవ వారమునుండి క్లాసులు ప్రారంభించబడును.

★ Admissions 16—3—81 నుండి తీసుకోవబడును.

★ మీ Seat ని first Bach కే రిజర్వు చేసుకొండి.

(రెండవ బ్యాచ్ లేదు)

పూర్తి వివరములకు క్రింది చిరునామా గల ఆఫీసులో కలవండి లేదా 35 పైసలు Self addressed cover ని పంపించండి.

ఫోన్ : 1848

RAJU TUTORIALS

H. O.
Near V. R. College
Nellore

B. O.
Opp. Fish Market,
Big Bazaar Nellore.


## ఉత్తరక్రియలు

●●●

దువ్వూరు

ముద్దుకృష్ణారెడ్డిగారు

6-3-81 తేది రాత్రి 9-30 గంటలకు

హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు.



ఆయన ఆత్మకు శాంతిని కలుగజేయమని

భగవంతుని ప్రార్థిస్తున్నాము.

— ఇట్లు: —

దువ్వూరు రాధాకృష్ణారెడ్డి J. E., I & P D, చంద్రశేఖరరెడ్డి (కుమారులు)

★ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి అండ్ సన్స్ ★ అత్తిపల్లి బాలిరెడ్డి అండ్ బ్రదర్స్, బుచ్చిరెడ్డిపాళెం ★ వేగూరు రమణారెడ్డి అండ్ బ్రదర్స్, పేమూరు ★ మాగుంట బలరామరెడ్డి అండ్ బ్రదర్స్, చింతోపు ★ బిక్కంరెడ్డి జయరామరెడ్డి అండ్ బ్రదర్స్, ఓమూరు ★ యర్రంరెడ్డి రమణారెడ్డి అండ్ బ్రదర్స్, చింతోపు ★ నాగరెడ్డి దశరథరామిరెడ్డి, నాగారెడ్డి వేణుగోపాలరెడ్డి, చెన్నపల్లిపాళెం ★ సోమిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అండ్ బ్రదర్స్, పేమూరు.

ఉత్తరక్రియలు :-

20-3-81 శుక్రవారం నిలుపు; 21-3-81 శనివారం ఎత్తురేవు

చింతోపు గ్రామంలో వారి స్వగృహమున జరుగును.


...nted & Publi...ed by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1 (A. P.)